

పురస్కారం అందుకుంటున్న విద్యావేత్త చుక్కా రామయ్య

# యువతరానికి స్ఫూర్తి అక్కినేని

- ఏఎన్నార్ అవార్డు ప్రదానంలో తోటకూర ప్రసాద్ వ్యాఖ్య
- వైభవోపేతంగా కార్యక్రమం
- చుక్కా రామయ్యకు విద్యారత్న
- హాజరుకాని కృష్ణ దంపతులు

హైదరాబాద్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): "అక్కినేని నాగేశ్వరరావు మహానటుడు. ఎన్నో వైవిధ్యమైన పాత్రల్ని పోషించి మహోన్నత స్థానానికి చేరుకున్నారు. యువతరానికి ఆయన స్ఫూర్తి ప్రదాత. ఆయన స్ఫూర్తితోనే ఈ సంస్థను మొదలుపెట్టాం. గతేడాది డిసెంబరులో ఏఎన్నార్ కాలేజీలో తొలిసారి వేడుకలను నిర్వహించాం. అందులో భాగంగానే ఏఎన్నార్ శిలావిగ్రహాన్ని ఆవిష్కరించాం. మద్రాసులో వేళ్లూనుకున్న తెలుగు పరిశ్రమను హైదరాబాద్‌కు తీసుకురావడానికి కృషి చేసిన వ్యక్తి ఆయన. అందుకే రెండో వార్షికోత్సవ వేడుకలను ఇక్కడ నిర్వహించాం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాల్సిన తమిళనాడు గవర్నర్ రోశయ్యగారు అనారోగ్యం కారణంగా రాలేకపోయారు" అని అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా (ఎఎఫ్ఎ) అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర తెలిపారు. ఎఎఫ్ఎ తరఫున 'అక్కినేని ఇంటర్నేషనల్ రెండో వార్షిక అవార్డుల గాలా' కార్యక్రమం ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఎఫ్ఎన్‌సీసీలో జరిగింది. అక్కినేని కుమార్తె నాగసుశీల, మనవళ్ళు సుమంత్, సుశాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కినేని గోల్డెన్ హీరోయిన్లుగా సీనియర్ నటీమణులు కృష్ణవేణి, జమునను సత్కరించారు. అలాగే రంగస్థల రత్న బిరుదుతో ప్రజా నటుడు కరాటి లక్ష్మీనరసయ్యను, విద్యారత్న డాక్టర్ గుల్లా సూర్యప్రకాశ్‌ను, సేవారత్నగా డా.సునీతా కృష్ణన్‌ను, కళారత్నగా నల్లా విజయ్‌ను, యువరత్నగా పూర్ణ మలావత్‌ను సత్కరించారు. 'యువతరాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు - పరిష్కార మార్గాలు' అనే అంశంతో లఘు చిత్రాల పోటీలను నిర్వహించి తొలి మూడు ఉత్తమ లఘు చిత్రాలకు నగదు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగసుశీల మాట్లాడుతూ "మా నాన్నగారు అమెరికా వెళ్ళిన ప్రతిసారీ వీళ్ళందరూ ఆయన బాగోగులు చూసుకున్నారు. ఆయన చివరి పుట్టినరోజుకు అమెరికా నుంచి వీళ్ళందరూ వచ్చారు. ఆయన కూతురిగా నాకు మరెన్నో జన్మలు కావాలనిపిస్తోంది. భయమన్నది తెలియని వ్యక్తిత్వం నాన్నగారి సొంతం. ట్రూలీ ట్రూలీ ఏఎన్నార్ లివ్స్ ఆన్. ఆయన అనుకున్న స్థాయిని చేరుకోవడానికి ఎంతో కష్టపడ్డారు" అని అన్నారు. తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్యతో పాటు జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకోవాల్సిన సూపర్‌స్టార్ కృష్ణ, గోల్డెన్ హీరోయిన్లుగా పురస్కారాలను అందుకోవాల్సిన విజయనిర్మల, జయప్రద, జయసుధ, సినీరత్న పురస్కా



పురస్కారం అందుకున్న నటీమణులు జమున, కృష్ణవేణి